రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

## వీధి కుక్కల దాడిలో 35మేక పిల్లలు మృతి

**షాబాద్, అక్టోబర్ 24, ప్రభాతవార్త :** వీధి కుక్కల దాడిలలో 35మేక పిల్లలు మృతిచెందిన సంఘటన మండల పరిధిలోని పోతుగల్ గ్రామంలో చోటుచేసు కుంది. బాధితుడు కార్ల శంకరయ్య తెలిపిన వివ రాల ప్రకారం.... గ్రామ సమీపంలో మేక పిల్లలను మందగా చేసి, మేకల ను మేపడానికి వెళ్లారు. తిరిగి వచ్చి చూసే సరికి 30మేక పిల్లలు, 5మేకలను వీధి కుక్కలు కరిచి దాడి చేయడంతో అవి మృతి చెం దాయి. మేకలు మేపుకుంటూ జీవిస్తున్న తనను ప్రభుత్వం ఆర్థి కంగా ఆదుకోవాలని బాధితుడు కోరారు.


మృతి చెందిన మేకపిల్లలు

## అమరులను స్మరించుకుంటూ 3 కి.మీ నడుద్దాం
### జిల్లా ఎస్పీ నారాయణరెడ్డి

**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త:** పోలీసు అమరుల త్యాగాలు మరువలేనివని, వారిని స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని జిల్లా ఎస్పీ కె.నారాయణరెడ్డి తెలిపారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలలో భాగంగా నిర్వహించు కార్యక్రమాలను ఉద్దేశించి గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో లో శుక్రవారం ఉదయం 6.30 నుంచి 8 గంటల వరకు వికారాబాద్ పట్టణంలోని జిల్లా అటవీశాఖ కార్యాలయం నుంచి హరిత రిసార్ట్స్ వరకు సైకిల్ ర్యాలీ, 3 కి.మీ రన్నింగ్ నిర్వహించనున్నట్లు ఎస్పీ తెలిపారు. ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో రక్తదాన శిభిరం నిర్వహిం చను న్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో యువకులు, విద్యార్థులు, జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

## చటాన్‌పల్లి రైల్వే బ్రిడ్జి పనులు త్వరగా పూర్తి చేయండి


కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న శ్రీవర్ధన్ రెడ్డి

**షాద్‌నగర్, అక్టోబరు 24 ప్రభాతవార్త :** చటాన్‌పల్లి రైల్వే ఓవర్ బ్రిడ్జి పను లు ఆగిపోవడంతో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని, బ్రిడ్జి పను లు త్వరగా పూర్తి చేయాలని, అదేవిధంగా ఎన్‌హెచ్ 44కు వెళ్లడానికి రైల్వే గేటు దగ్గర అదనంగా మరొక ఫ్లైఓవర్‌ను మంజూరు చేయాలని బీజేపి రాష్ట్రన కార్యవర్గ సభ్యులు నెల్లి శ్రీవర్ధన్ రెడ్డి కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు గంగాపురం కిషన్‌రెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు. సాను కూలంగా స్పందించి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఈ విషయమై రైల్వే జీఎం ను ఆదేశించినట్లు మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ చటాన్‌పల్లి బ్రిడ్జి పనులను ఆపడంతో ప్రజలు ఎన్నో రోజు లుగా నానా అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. బ్రిడ్జి పనులకు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన అనుమతులను ఇస్తే వెంటనే ఫ్లై ఓవర్ పనులను ప్రారంభిస్తామని రైల్వే అధికారి తెలిపినట్లు శ్రీవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.

# యధేచ్ఛగా పాల కల్తీ

**కల్తీ పాలు ఎలా తయారు చేస్తున్నారు?**
**కల్తీ పాలను గుర్తించే పద్ధతులు**

**యాచారం అక్టోబరు24,ప్రభాతవార్త :** ఉదయం మేల్కొన్న వెంటనే టీ తాగకపోతే మనలోని చాలా మందికి ఆరోజే గడవనట్లుగా ఉంటుంది. చిన్న పిల్లలకు పాలు,అన్నంలోకి పెరుగు,మజ్జిగ తయారీకి మిల్క్ నిత్యావసరంగా మారాయి.ఇవే కాకుండా మన నిత్య జీవితంలో పాల ఉత్ప త్తులు ఎన్నో.ఇటువంటి పాలను కొంతమంది ప్రబుద్ధులు కల్తీ చేస్తున్నారు. గతంలో చిక్కని పాలల్లో కొంచెం నీళ్లు కలిపేవారు .కానీ ఇప్పుడు ఏకంగా నకిలీ పాలనే తయారు చేస్తున్నారు. కొం దరైతే విషపూరిత డిటర్జెంట్,యూరియా లాం టివి కలుపుతున్నారు. పాల కల్తీపై పలు చోట్ల కేసులు నమోదువుతున్నాయి.నమ్మకమైన వ్యక్తు ల లేదా సంస్థల నుంచి మాత్రమే కొనుగోలు చే యాలని, అనుమానం వస్తే పరీక్షించి చూసుకో వాలని నిపుణులు సూచిస్తున్నారు.

**నీళ్లను కలిపిన పాలు**

ఓ చుక్క మిల్క్‌ను నున్నని,ఏటవాలు ప్రదేశంలో ఉంచినప్పుడు స్వచ్ఛమైనవి నెమ్మదిగా కదులు తూ అవి జారిన తలంపై తెల్లని మచ్చ ఏర్పడు తుంది. నీళ్లు కలిసిన పాలు ఐతే త్వరగా ప్రవహించి ఎటువంటి మచ్చ జాడ కనిపించదు.

**పిండి పదార్థాలతో కల్తీ**


కల్తీ గురవుతున్న పాలు

పాలల్లో కొన్ని చుక్కల అయోడిన్ ద్రావణాన్ని కలిపినప్పుడు నీలి రంగుకు మారినట్లయితే పిండి పదార్థాలు కల్తీ జరిగినట్లు.

**యూరియా కలిపి తయారు చేసిన పాలు**

టీస్పూను మిల్క్‌కు ఆఫ్ టెబుల్ స్పూన్ సోయా బిన్ పిండిని కలిపి మిశ్రమాన్ని బాగా కలియ దిప్పి 5 నిమిషాల తరువాత ఆ పాలలో రెడ్ లిట్మస్ కాగితాన్ని ముంచితే నీలి రంగుకు మా రుతుంది.లిట్మస్ పేపర్లు అన్ని మందుల దుకా ణాల్లో లభ్యమవుతాయి.

**డిటర్జెంట్ కలిపి తయారు చేసిన పాలు**

5 మిల్లీలీటర్ల పాలు,5 మిలీ నీళ్లు కలిపి భాగా కలిపి తిప్పితే నురగ ఏర్పడితే డిటర్జెంట్ కల్తీ జరిగినట్లు లెక్క.

**కృత్రిమ పాలు**

ఈ కృత్రిమ పాలు చేదు రుచి కలిగి,వేళ్ల మధ్య లో తీసుకొని రుద్దినప్పుడు సబ్బు వంటి భావన కలుగుతుంది.వేడి చేసినపుడు పసుపు రంగులోకి మా రతాయి. కృత్రిమ పాల తయారీకి నీళ్లు, రంగులు, తక్కువ ధర నూనెల,క్షార ద్రావణాలు ,యూరియా ,డిటర్జెంట్లు వాడతారు.

నకిలీ పాలు గుర్తించగానే ఫుడ్ సేఫ్టి అధికారు లకు గాని పోలీసులకు గాని సమాచారం అందిం చండి ..ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలో మీ వంతు సహకారం అందించండి

## యాదవ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి


సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నేతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 24) :** రంగారెడ్డి జిల్లా నియోజకవర్గ స్థాయి యా దవ సదర్ సమ్మేళనం సన్నాహక సమావేశాన్ని ఫరూఖ్‌నగర్ మండల సింగిల్ విండో చైర్మన్ ధారమోని బక్కన్న యాదవ్ అధ్యక్షతన స్థానిక మల్లికార్జున మినీ ఫంక్షన్ హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడు తూ యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను భక్తి శ్రద్దలతో జరుపుకునే పండగ అని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని, ఈ సాంప్రదాయాన్ని గత పది సంవత్సరాలుగా షాద్‌నగర్ పట్టణం లో నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం కూడా యాదవుల ఐక్యతను చాటే విధంగా నియోజకవర్గంలోని ఆరు మండలాల యాదవులు పాల్గొనే విధంగా వారితో చర్చించడానికి ఈ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. నవంబర్ 10న ఆదివారం సాయంత్రం పట్టణ ముఖ్య కూడలిలో సదర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. యాదవులు పార్టీలకు అతీతంగా పాల్గొని సదర్‌ను విజయవంతం చేయా లని కోరారు. ఈ కార్యక్రమంలో గడ్డం శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యా దవ్, నడికూడ యాదగిరి యాదవ్, జంగ నర్సింహులు యాదవ్, తుమ్మల నరసిం హ్మా యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్, బాతుక దేవేందర్ యాదవ్, మెండె కృష్ణ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, నక్క బాల్‌రాజ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మన్నె నారాయణ యాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్, కాగుల పరంధాములు యాదవ్, దోర్న ప్రవీణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సరుకులను అందించాలి
### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 24) :** ప్రజలకు నాణ్యమైన సరుకు లను చౌకధరలకు అందించే విధంగా వ్యాపారస్తులు ముందుకు పోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెడ్ రోజ్ గ్రూప్స్ చైర్మన్ సయ్యద్ హమీదుద్దిన్ మార్ట్‌ను ప్రారంభించిన అనంతరం వినియో గదారులకు నాణ్యమైన వస్తువులను అందించడమే ధ్యేయంగా రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్‌లను విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. టీయూడబ్ల్యుజే 143 రాష్ట్ర నాయకులు ఖాజాపాష (కేపీ), నాయకులు మాట్లాడుతూ హైదరా బాద్ జంట నగరాల్లో ఇది నాల్గవ మార్ట్ అని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మార్ట్‌లను ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవడం సం తోషకరమన్నారు. ఇలాంటి మార్ట్‌ల ద్వారా చాలా మందికి ఉపాధి అవకా శాలు కలుగుతున్నాయని, రెడ్ రోజ్ వ్యాపార సంస్థలు మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరేందర్, ప్రముఖ రియల్టర్ సయ్యద్ ఇబ్రహీం, పీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్, యువ నాయకులు ముబారక్ ఖాన్, సయ్యద్ మునావర్, రెడ్ రోజ్ గ్రూప్ మేనేజింగ్ సీఈవో జీషానుద్దిన్, డైరెక్టర్ మహ్మద్ మిస్బావుర్ రహమాన్, మహ్మద్ ఆసీఫ్, అబూ అఫ్మల్, ఆషియానా గ్రూప్స్ అధినేత యూసూఫ్ బామాస్, ఎంఐఎం అధ్యక్షుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్ అక్రమ వెంబచర్‌ను పరిశీలించిన డిఎల్‌పివో సతీష్‌రెడ్డి

**వార్త కథనానికి స్పందన**

**మొయినాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త :** వార్త కథనానికి స్పంధన వార్త కథనంలో సురం గల్ రెవెన్యూలో వాగులపై, అక్రమంగా నిర్మిం చిన ప్రహరీ గోడ, వెంచర్‌లు చేసి ఇష్టాను సారంగా బోరుబావులు త్రోవి, 111 జీవోకు విరు ద్ధంగా నిర్మాణాలను చేప్పాట్టారని వార్త న్యూస్ పేపర్‌లో వచ్చిన వార్తను చూసి డిపివో, యొక్క ఆదేశాల మేరకు వచ్చి సురంగల్‌లో ఉన్న సర్వే నెం 281, 276, 271 సర్వే నెంబర్‌లలో ఉన్న నిర్మాణాలను పరిశీలించడం జరిగిందని, ఇక్కడ జరుగుతున్న అక్రమ నిర్మాణాలను తొలగించేం దుకు డిపివోకు పూర్తి వివరాలను రిపోర్టును అం దజేశామని, వారం రోజుల్లో పూర్తిగా చట్టానికి విరుద్ధంగా ఉన్న వాటిని రూల్స్ ప్రకారం వారం రోజుల్లో నేలమట్టం చేస్తామన్నారు,

ఇరిగేష్ డిపార్ట్ మెంటుతో కూడ మాట్లాడమని, వాగుపై రెండు వైపుల ప్రహరి నిర్మించారని, వారి కో ఆర్డినేషన్‌తో నిర్మాణాలను నేలమట్టం చేస్తామ న్నారు, మండల ఎంపీవోకు, గ్రామ కార్యాదర్శికి విధులను పట్టించుకోకుండా ఇంత నిర్మాణాలు జరుగుతుంటే ఏంచేస్తున్నారని నోటీసులను ఇచ్చా మన్నారు, డిఎల్‌పీవో రాకతో ఇన్ని రోజులు వారి పంట పోలలాకు పోంచి ఉన్న ప్రమాదనికి భయ పడినట్లు డిఎల్‌పివో ప్రహరిని తొలగిస్తామని చెప్పడంతో అధికారి పట్ల సంతోషాన్ని వ్యక్త పరిచిన చుట్టు పక్కల రైతులు, గ్రామ ప్రజలు.

## యశోదకు ప్రపంచ సాహితి కళా జాతరలో జాతీయ పురస్కారం


సాహితీ కళా జాతర పురస్కారం అందజేస్తున్న సాహితీకర వేదిక సభ్యులు

**యాచారం అక్టోబరు24,ప్రభాతవార్త :** యాచారం మండల పరిధిలోని తాడిపర్తి గ్రామానికి చెందిన కొప్పు యశోద నరసింహ గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ పొలాల్లో,పండగ పద్దాం కార్యక్రమంలో పాటలు పాడేవారు.గత కొంత కాలంగా గ్రామీణ సాంస్కృతి సాంప్రదాయాలకు సంబంధించిన పాటలు పాడారు.ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెంలో జరిగిన ప్రపంచ తెలుగు సాహితి కళా జాతరలో పాల్గొన్నారు.యశోదను గాయకురాలుగా గుర్తించి జాతీయ పురస్కారం అందజేస్తూ ఐఎస్ఓ గుర్తింపు కలిగిన సాహితీ సంస్థ శ్రీశ్రీ కళావేదిక సీఈవో శ్రీ కత్తిమండ ప్రతాప్ అంతర్జాతీయ కన్వీనర్,హుండీ రమావతి దేవి జాతీయ కన్వీనర్ హిస్టరీ భూషణం మేడం పుస్కారాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో శ్రీశ్రీ కళా వేదిక రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందరూ పాల్గొన్నారు.24 గంటల పాటు నానాస్టాప్ వరల్డ్ రికార్డు సాధించిన ప్రపంచ తెలుగు కవి సమ్మేళనం సహిదీ సదస్సు పుస్తక ఆవిష్కరణలు రంగస్థలం కళా ప్రదర్శన జానపద పాటలు నాటిక నాటకం నాట్యం వివిధ రంగాల సంప్రదాయ ప్రదర్శనలు కళాజాతరలో ప్రదర్శించారు.యశోధకు సాహితీ వేదిక జాతీయ పురస్కారం రావడం గాయకురాలును గ్రామస్తులు బంధు మిత్రుడు అభినందించారు.

# రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలి

### ధాన్యం కొనుగోలులో జాప్యం : వైఎస్ఆర్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు చేసిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని ఘట్‌కేసర్ మాజీ ఎంపిపి-బిజెపి రాష్ట్ర కార్యవర్గసభ్యులు ఏనుగు సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఘట్‌కేసర్ మున్సిపల్ మాదారం, ఎదులాబాద్‌ల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ఆయన సందర్శించి రైతులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. రెండు చోట్ల అధికారులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 15 రోజులు గడుస్తున్నా ఇప్పటి వరకు రైతుల నుంచి ధాన్యం సేకరణ జరుగలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. రైతుల పంట పండించి వరిధాన్యం ఎండ బెట్టారని అధికారులు ధాన్యం కొనుగోలు చేయడంలో జాప్యం చేస్తుండటంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ప్రభుత్వం రైతు ఋణమాఫీ, ఎకరానికి రూ.7,500లు పెట్టుబడి సాయంపై పూర్తిగా విఫలమయ్యిందని, రేవంత్ సర్కార్ రైతుల కష్టాలే పెట్టుబడిగా పండించిన పంటలకు రూ.500 బోనస్ ఇస్తామని హామీ ఇచ్చి మరచిపోయిందని ఆయన విమర్శించారు. తెలంగాణ ఆర్థిక ముఖ చిత్రానికి జీవనాడి వంటి వ్యవసాయ పట్ల శీతకన్ను ప్రదర్శిస్తున్న కాంగ్రెస్‌పార్టీ చేతకాని ప్రభుత్వం తప్పుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలుపై సర్కార్ అలసత్వవైఖరికి నిరసనగా బిజెపి ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని మాజీ ఎంపిపి స్పష్టం చేశారు. ఘట్‌కేసర్ రైతుసేవా సహకార సంఘం డైరక్టర్ జిల్లాల పోచిరెడ్డి, మాదారం మాజీ సర్పంచ్ నల్లోళ్ల యాదగిరి, బిజెపి మండల ప్రధానకార్యదర్శి రాచకట్ల శ్రీశైలం, గ్రామబిజెపి అధ్యక్షులు కుమారస్వామి, నాయకులు ఏనుగు మచ్చేంధర్‌రెడ్డి, బట్టె లక్ష్మణ్‌రావు, జిల్లాల రాజశేఖ రెడ్డి, పోలు భాస్కర్, కుమార్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వి.సి.సజ్జనార్‌కు కిశోర్ శుభాకాంక్షలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 24) :** తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ ఎం.డి. వి.సి. సజ్జనార్ జన్మదినం సందర్భంగా షాద్‌నగర్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు ఒగ్గు కిశోర్ శుభాకాంక్షలు తెలియజేశారు. గురువారం ఆయన కార్యాలయంలో కలుసుకున్న ఒగ్గు కిశోర్ ఆర్టీసీ ఎం.డి. వి.సి.సజ్జనార్‌కు పుష్ప గుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఉద్యోగస్తులకు ఎల్లప్పుడు అండగా ఉంటాం
### టీజీవోస్ జిల్లా అధ్యక్షులు రామారావు


మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందిస్తున్న రామారావు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 24) :** ఉద్యోగస్తులకు తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఎల్లప్పుడు అండగా ఉంటుందని టీజీవోస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ కె.రామారావు అన్నారు. గురువారం టీజీవోస్ సంఘం బలోపేతానికై చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా షాద్‌నగర్ నియో జకవర్గంలోని పలువురు అధికారులను ఆయన కలిశారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు ప్రభుత్వ ఉద్యోగులతో సమావేశమై వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. పట్టణంలోని మాజీ సైనికాధికారుల సమస్యలను మున్సిపల్ కమిషనర్ దృష్టికి తీసుకురాగా వాటి పరిష్కా రానికి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా టీజీవోస్ కార్యదర్శి శ్రీనేష్ కుమార్ నోరి, అసోసియేట్ ప్రసిడెంట్ వెంకటేష్, వైస్ ప్రసిడెంట్‌లు వెంకట్, అలివేలు మంగ, బాల్‌రాజ్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ అనిత, ఆర్గనైజింగ్ సెక్రెటరీ సైదమ్మ, మహేష్ పాల్గొన్నారు.

# ప్రమాదకర విద్యుత్ స్తంభాన్ని తొలగించాలి

### స్థంభాన్ని ఢీకొని పలువురికి ప్రమాదాలు

**శామీర్‌పేట, అక్టోబరు 24, ప్రభాతవార్త**

శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య కొండయ్‌బావి మూలమలుపు మజీద్ వద్ద రోడ్డుకు పక్కనే విద్యుత్ స్థంభం ఉండటం వల్ల పలువురు ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారని వెంటనే రోడ్డు పక్కన ఉన్న ఆ విద్యుత్ స్థంభాన్ని తొలగించాలని బాబగూడ గ్రామ రైతులు, పలువురు విద్యుత్ అధికారులను కోరారు. గురువారం శామీర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విద్యుత్ ఎడిని, ఎఇలను కలిసి స్థంభంను తొలగించాలని బాబగూడ వాసులు పలువురు విచ్చేసి డిమాండ్ చేశారు. శామీర్‌పేట మండలం తూంకుంట మున్సిపాల్టీలోని బాబగూడ గ్రామానికి చెందిన పలువురు నాయకులు,రైతులు శామీర్‌పేట విద్యుత్ సబ్‌స్టేషన్‌కు విచ్చేసి ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఎడి, ఎఇలు అందుబాటులో లేకపోవటంతో విద్యుత్ సబ్ ఇంజనీర్‌కు వారు కలిసి వినతిపత్రాన్ని అందజేయటం జరిగిందన్నారు. రోడ్డు పక్కనే మూలమలుపు వద్ద విద్యుత్ స్థంభం ఉండటం వల్ల ఇప్పటి వరకు పలు సార్లు జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐదు మంది వరకు ప్రాణాలు కోల్పోవటం జరిగిందన్నారు. వెంటనే ఆ రోడ్డు పక్కనే ఉన్న ఆ విద్యుత్ స్థంభంను తొలగించాలని కోరారు. గతంలో పలుసార్లు సంబంధిత అధికారులకు సమస్యను పరిష్కరించాలని, స్థంభంను తొలగించాలని విన్నవించినా స్పందన లేకుండా పోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్ల పలువురు స్థంభంను ఢీకొని మృతిచెందారని అన్నారు. అధికారులకు ఫిర్యాదులు చేసినా అధికారులు స్పందించటం లేదని దీంతో విద్యుత్ ఎడి ఆఫీస్‌కు సబ్‌స్టేషన్‌కు రావటం జరిగిందని వారు అన్నారు. ఇకనైనా విద్యుత్ ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ప్రమాదకరంగ ఉన్న ఆ విద్యుత్ స్థంభాన్ని తొలగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు నర్సింహ్మారెడ్డి, రైతులు బాల్‌రెడ్డి, బలవంతరెడ్డి, స్వామి, అంజిరెడ్డి, సురేందర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, సంతోష్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.


శామీర్‌పేటలో విద్యుత్ ఎడి ఆఫీస్ వద్ద ఆందోళన వ్యక్తం చేసి విద్యుత్ సబ్ ఇంజనీర్‌కు వినతిపత్రంను అందజేసిన బాబగూడ వాసులు


## సీనియర్ సివిల్ జడ్జికి ఘన స్వాగతం


పుష్ప గుచ్ఛాలిచ్చి స్వాగతం పులుకుతున్న బార్ అసోసియేషన్ సభ్యులు

**వికారాబాద్,అక్టోబర్ 24, ప్రభాతవార్త:** భద్రాద్రి నుంచి పదోన్నతి పై వికారాబాద్ సీనియర్ సివిల్ జడ్జి గా వచ్చిన న్యాయమూర్తి ఎం.వెంకటేశ్వర్లు కు వికారాబాద్ బార్ అసోసియేషన్ సభ్యులు గురువారం ఘన స్వాగతం పలికారు. న్యాయమూర్తికి పుష్ప గుచ్ఛాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయ మూర్తి సున్నం.శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, జిల్లా న్యా యసేవాధికారాసంస్థ కార్యదర్శి, న్యాయమూర్తి డీ.బీ శీతల్, ప్రిన్సిపాల్ జూనియర్ న్యాయమూర్తి శ్రీకాంత్, అదనపు జూనియర్ న్యాయమూర్తి శృతి దూతా. బార్ అసోసి యేషన్ ప్రధాన కార్యదర్శి సీహెచ్.వెంకటేష్ న్యాయవాదులు కమాల్‌రెడ్డి, పరమా నందరావ్, గోవర్ధన్‌రెడ్డి, బి.నారాయణ, సంపూర్ణానంద్, శంకరయ్య, యాదవరెడ్డి, శుక్లవర్ధన్‌రెడ్డి, న్యాయవాదులు ఆనంద్, బాలయ్య, రమేష్, నర్సిములు, తులిసిరా మ్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## గున్న భీమయ్యను పరామర్శించిన మాజీ మంత్రి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 24) :** ఫరూఖ్‌నగర్ మండలం ఎలికట్ట గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు గున్న భీమయ్య కుమారుడు గున్న మల్లేష్ యాదవ్ మృతి పట్ల మాజీ మంత్రి పి. శంకర్ రావు సానుభూతి ప్రకటించారు. గురువారం ఎలికట్ట గ్రామానికి చేరుకున్న మాజీ మంత్రి శంకర్ రావు గున్న భీమయ్యను కలిసి దిగ్భ్రాంతి వ్యక్తం చేసి పరామర్శించారు. ఆయన వెంట ప్రముఖ న్యాయవాది మోముల బసప్ప, జాంగారి రవి, అన్నారం యాదగిరి, సురేష్, మూర్తి, తదితరులు ఉన్నారు.


గున్న భీమయ్యను పరామర్శిస్తున్న మాజీ మంత్రి శంకర్ రావు


కొల్తూర్ గ్రామంలో మట్టి పరీక్షలు చేసి ఫలితాలను రైతులకు అందజేసిన శాస్త్రవేత్తలు, అధికారులు

## కొల్తూర్‌లో మట్టి పరీక్షలు ఫలితాల రికార్డు పంపిణీ

**శామీర్‌పేట, అక్టోబరు 24, ప్రభాతవార్త**

కొల్తూర్ గ్రామంలో ఇక్రిశాట్-లారస్ ల్యాబ్స్ చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వ ర్యంలో మట్టి పరీక్షలు నిర్వహించి వాటికి ఫలితాలను రైతులకు అంద జేశారు. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని కొల్తూర్ గ్రామంలో మట్టి పరీక్షలు, వాటికి ఫలితాలను రికార్డు రూపంలో తెలియజేశారు. ఇక్రిశాట్ శాస్త్రవేత్త డాక్టర్ పుష్పజిత్ చౌదరి, మేనేజర్ సి.విజయరంగనాథ్, చేతన నింజ్, లావణ్య, కుసుమ, లక్ష్మణ్‌రెడ్డి, మహేంద్ర,సుగుణ, నవీన్, అగ్రికల్చర్ ఆఫీసర్స్ ఏడిఓ వెంకట్రామరెడ్డి, ఎఒ రవికుమార్, మాజీ సర్పం చు నల్ల శిల్ప పలువురు రైతులు పాల్గొన్నారు. రైతులకు ఇక్రిశాట్ శాస్త్రవేత్త చేతుల మీదుగా హెల్త్‌కార్డ్సు (మట్టిపరీక్షల ఫలితాల రికార్డ్స్) పంపిణీ చేశారు.

## 26న మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో జాబ్‌మేళా
### జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబరు 24, ప్రభాతవార్త** ఈ నెల 26వ తేదీన మేడ్చల్ ప్రభుత్వ ఐటిఐలో నిరుద్యోగ యువతీ,యువకుల కోసం జాబ్‌మేళా జరుగుతుందని ఆసక్తి ఉన్న వారు పాల్గొనాలని మేడ్చల్ జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎం.రాధిక కోరారు. మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా పరిధిలోని నిరుద్యోగ యువతీ,యువకులు ఈ నెల 26న ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు జాబ్‌మేళాలో పాల్గొనాలని కోరారు. స్టాఫింగ్ టైటాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌లో మల్టిపుల్ జాబ్ రోల్స్ ఇన్ స్టాఫింగ్ టైటాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగం కోసం దరఖాస్తులు వెబ్‌సైట్‌లో రిజిష్టర్ చేసుకోవాలని సూచించారు. టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లోమా, డిగ్రీ ఏదైనా ఉన్న వారు పాల్గొనవచ్చన్నారు. ఆ కంపెనీ హెచ్ఆర్ ప్రతినిధులచే ఇంటర్వ్యూ నిర్వ హించటం జరుగుతుందన్నారు. మరిన్ని వివరాలకు 9866465024, 738680 9422లను ఫోన్‌లో సంప్రదించాలని ఆమె సూచించారు.



అక్రమంగా తరలిస్తున్న కలప డిసిఎంను స్వాధీనం చేస్తుకున్న పోలీసులు

## అక్రమంగా తరలిస్తున్న కలప డిసిఎం పట్టివేత

**ధారూర్, అక్టోబరు 24 ప్రభాతవార్త** అనుమతులు లేకుండా కలప తరలిస్తున్న డిసిఎం ను పోలీసులు పట్టుకుని స్టేషన్‌కు తరలించారు. వివరాలు ఇలా ఉన్నాయి. మండల కేంద్రంలోని కోట్‌పల్లి కూడలి నుంచి తహసీల్దార్ కార్యాలయం వైపు అనుమానాస్పదంగా డిసిఎం వెళ్తుంది. అక్కడ విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ శంకర్ వాహనాన్ని ఆపి తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతి పత్రాలు లేకపోవడంతో పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్ శ్రీనివాస్‌పై కేసు నమోదు చేసినట్లు వేణుగోపాల్ గౌడ్ తెలిపారు.

## కార్యకర్తలకు అండగా బిజెపి వడ్లనందు



బిజెపి సభ్యత్వ నమోదులో కార్యక్రమంలో పాల్గొన్న వడ్ల నందు

**ధారూర్, అక్టోబరు 24 ప్రభాతవార్త** కార్యకర్తలకు బిజెపి పూర్తి అండగా ఉంటుందని బిజెపి వికారాబాద్ కోఆర్డినేటర్ వడ్ల నందు స్పష్టం చేశారు. గురువారం మండల పరిధిలోని రుద్రారం అవుసుపల్లి గ్రామాలలో స్థానిక నాయకులతో కలిసి బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై ఆయన మాట్లాడారు. బిజెపి పట్ల యువత ఆసక్తి రోజురోజుకు పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసియస్ వైస్ చైర్మన్ రాజు నాయక్ వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ అంజ య్య మండల రైతుబంధు మాజీ అధ్యక్షుడు వెంకటయ్య మాజీ సర్పంచులు రాం చంద్రయ్య యాదగిరి ఉపసర్పంచ్ ఉలేందర్ గ్రామకమిటీ అధ్యక్షుడు ఉలేందర్ కృష్ణ రాజు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## నూతన మండల విద్యాధికారిగా సన్మానం

**తలకొండపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త** నూతన తలకొండపల్లి మండల విద్యాధికారిగా కేతవత్ చంప్లనాయక్ వారిని సన్మానిస్తున్న తలకొండపల్లి ప్రైవేట్ పాఠశాల యాజమాన్యాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఎంఈవో, ఎంఆర్‌సి బృందం శ్రీశైలం మల్లయ్య విజయ్ శేఖర్ మరియు ప్రైవేట్ స్కూల్స్ ప్రిన్సిపల్స్ శ్రీనివాస్ రెడ్డి లక్ష్మణ్ గిరి తదితరులు ఉన్నారు.

## గ్రామ శాఖ కార్యదర్శిగా పెంటయ్య ఎన్నిక

**తలకొండపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామశాఖ మహాసభలు నిర్వహించిన సభలలో గ్రామ శాఖ కార్యదర్శిగా జిల్లెల పెంటయ్యను మెజార్టీ పార్టీ సభ్యులు ఎన్నుకున్నారు. ఈ మహాసభలలో సీనియర్ సిపిఎం నాయకులు ఎం యాదయ్య ఆమనగల్ ఏరియా కమిటీ కన్వీనర్ కానుగుల వెంకటయ్య ఏరియా కమిటీ సభ్యుడు గుమ్మడి కురుమయ్యలు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ సభ్యులు ఎస్ రమేష్ బల్టు పర్వతాలు బి జంగయ్య టీ పోచయ్య రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేరక విధానాలను వ్యతి రేకించాలి

**తలకొండపల్లి, అక్టోబరు 24 ప్రభాతవార్త** తలకొండపల్లి మండలం పడకల్ గ్రామ సిపిఎం శాఖ మహాసభలలో సిపిఎం సీనియర్ నాయకుడు ఎం యాదయ్య మాట్లాడుతూ కేంద్రంలో ఎన్డీఏ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేరక విధానాలను వ్యతి రేకించాలని యాదయ్య అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన వాగ్దానాలను అమలు చేయాలని ఇందిరమ్మ కమిటీలను పార్టీ పరంగా కాకుండా గ్రామ సభలు నిర్వహించి ప్రజాభిప్రాయం మేర కు కమిటీలు ఉండాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆమనగల్లు ఏరియా కమిటీ కన్వీనర్ కానుగుల వెంకటయ్య మాట్లా డుతూ పాలస్తీనా ప్రజలపై బాంబులు కురిపిస్తు రక్తపాతం సృష్టిస్తున్న ఇజ్రాయిల్ దేశానికి మనదేశంలో ఉన్న అదానీ డిపెన్స్ ఏరోస్పేస్ కంపెనీ ద్వారా ఇజ్రయిల్ దేశానికి సరఫరా చేస్తున్న డ్రోన్లను వెంటనే ఆపాలని డిమాండ్ చేశారు. పాలస్తీనా ప్రజల మానప్రాణాలను మారణ హోమం ఆపుటకు భారత ప్రభుత్వం కృషి చేయాలని కోరారు. 2 లక్షల రుణమాఫీ అర్హులైన రైతులందరికీ వర్తింపజేయాలి, రైతు భరోసా పథకంలో రైతులందరికీ నిధులను విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూనంగా ఎన్నికైన గ్రామ కార్యదర్శి జల్లెల్ల పెంటయ్య మాట్లాడుతూ పడకల్ గ్రామంలో ప్రజా సమస్యలు అనేక ఉన్నందున సమస్యల పరిష్కారం కోసం గ్రామశాఖ ఆధ్వర్యంలో పోరాటలు ఉద్యమాలు చేసి పరిష్కరించడానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ పార్టీ సభ్యులు ఎస్ రమేష్ టి పోచయ్య బిరాములమ్మ జంగయ్య బట్టు పర్వతాలు పాల్గొన్నారు.

## పారిశుద్య పనులు సక్రమంగా చేయాలి: చైర్‌పర్సన్

**ఘట్‌కేసర్, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** పట్టణాన్ని పరిశుభ్రంగా తయారు చేయడంలో పారిశుద్య కార్మికులు శ్రద్ధ వహించాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ అన్నారు. ఘట్‌కేసర్ పట్టణంలో గురువారం తెల్లవారుజామున ఆమె రోడ్లపై నిర్వహిస్తున్న పారిశుద్య పనులను పరిశీలించారు. బస్‌టెర్మినల్ పరిసరాల్లో విధులకు హాజరై పనులు చేస్తున్న కార్మికులకు సంబంధించిన హాజరుపట్టికను పరిశీలించిన చైర్‌పర్సన్‌కార్మికులతో మాట్లాడారు. స్వచ్ఛభారత్‌లో భాగంగా పారిశుద్య కార్మికులు మున్సిపాలిటీలోని ప్రతిబస్తీని పరిశుభ్రంగా ఉండేలా చూడాలని, రహదారిపై చెత్త ఉండకుండా చూస్తూ దుకాణదారులు కూడా చెత్తను రోడ్డుపై వేయకుండా తెలియజేయాలన్నారు. ప్రజలు, వ్యాపారులు చెత్తను చెత్తసేకరణ వాహనంలోనే వేయా లని ఆమె సూచించారు.

## పాత్రికేయులకు వర్క్‌షాప్

**రామాయంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** మెదక్ పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో శుక్రవారం జర్నలిస్టులకు వర్క్‌షాప్ నిర్వహించ నున్నట్లు ప్రెస్ ఇన్ఫర్మేషన్ డిప్యూటీ డైరెక్టర్ మానస్‌కృష్ణకాంత్ తెలిపారు. మెదక్ జిల్లా పాత్రికేయులకు ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఆహ్వానం పలుకు తుందన్నారు. మెదక్ పట్టణంలోని సమీకృత కలెక్టరేట్ కార్యాలయంలో ఈనెల 25వ తేదీ శుక్రవారం ఉదయం 10.15 గంటలకు హైదరాబాద్ ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో జర్నలిస్టుల కోసం మీడియా వర్క్‌షాప్ నిర్వహిస్తోందని తెలిపారు. ముఖ్య



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ రంగస్వామి

## అంకిత భావంతో విధులను నిర్వర్తించండి

**కొందుర్గు, అక్టోంబర్ 24, (ప్రభాతవార్త) :** అంకిత భావంతో ప్రజలకు సేవలందించి పోలీస్ వ్యవస్థకు మంచి పేరు తేవాలని షాద్‌నగర్ అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ రంగస్వామి సిబ్బందికి సూచించారు. గురువారం నాడు ఆయన స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్ నిర్వహణ రికార్డులను తనిఖీ చసి సంతృప్తిని వ్యక్తం చేశారు. మండలంలో శాంతి భద్రతలు, పెట్రోలింగ్ నిర్వహణ తదితర అంశాల గూర్చి ఎస్సై జె.కృష్ణయ్యను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ సిబ్బందితో సమావేశమై విధినిర్వహణలో ప్రజలతో ఎలా ఉండాలనే అంశాలపై పలు సూచనలు సలహాలు ఇచ్చారు. అనంతరం స్టేషన్‌తో పాటు ఆవరణ మొత్తం పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేసి సిబ్బంది పనితీరును అభినందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సీఐ నర్సయ్య, ఎస్సై జె.కృష్ణయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు షురూ

### మండల పశువైద్య అధికారి బిక్యానాయక్



**శామీర్‌పేట, అక్టోబరు 24, ప్రభాతవార్త**

గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు రైతులు వాటికి టీకాలు వేయించాలని, అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని శామీర్‌పేట మండల పశువైద్య అధికారి డాక్టర్ బి.బిక్యానాయక్ సూచించారు. గురువారం శామీర్‌పేట మండలంలోని బాబగూడలో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగ శామీర్‌పేట మండల పశువైద్య అధికారి డాక్టర్ బి.బిక్యానాయక్ మాట్లాడుతూ ఇప్పటి వరకు శామీర్‌పేట, మజీద్‌పూర్, బాబగూడ గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు వేసే కార్యక్రమాన్ని ప్రారంభించామన్నారు. ఈ నెల 15వ తేదీ నుంచి నవంబరు 25వ తేదీ వరకు గ్రామాల్లో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేయటానికి కార్యచరణ రూపొందించినట్లు గ్రామాల్లో రైతులు పశువులకు గాలికుంటు వ్యాధీ టీకాలు వేయించాలని ఆయన కోరారు. గాలి కుంటు వ్యాధి నివారణకు ప్రభుత్వం ఉచితంగ టీకాలు ఇవ్వటానికి అందజేస్తున్నందున పశువులకు వేయించాలని ఆయన సూచించారు. ప్రతి గ్రామంలో పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు వేసి జియోట్యాగింగ్ చేసి అనంతరం ఆన్‌లైన్ చేస్తున్నామన్నారు. ఇప్పటి వరకు మూడు గ్రామాల్లో 1303పశువులకు టీకాలు వేయటం జరిగిందని డాక్టర్ బిక్యానాయక్ పేర్కొన్నారు. పశువులకు టీకాలు వేయటం వల్ల పశువులకు కాళ్లగిట్టలకు పండ్లు వంటివి రాకుండ ఉంటాయని, మూతి నుంచి సొల్లు కూడ కారకుండ టీకాలు నివారిస్తుందని డాక్టర్ బిక్యానాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యులతో పాటు సిబ్బంది ఎన్.భాస్కర్, ఎన్. భస్వరాజ్, ఖాజామొయినొద్దీన్, జగదీశ్వరి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఉచిత మెగా శిబిరం విజయవంతం



.లక్ష్మాపూర్ గ్రామంలో ఉచిత మెగా ఆరోగ్య శిబిరం జరిగిన దృశ్యం

**శామీర్‌పేట, అక్టోబరు 24, ప్రభాతవార్త**

మెడిసిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో లక్ష్మాపూర్ గ్రామపంచాయతీ వద్ద ఉచిత మెగా ఆరోగ్య శిబిరం జరిగింది. గురువారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో ఉచిత ఆరోగ్య శిబిరం జరిగింది. ఈ శిబిరంలో బిపి, షుగర్, కంటి పరీక్షలు, అదే విధంగ చెవి,ముక్కు,గొంతు, వరిబీజం, బీజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్, గర్బ సంచికి సంబంధించి సమస్యలు, కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు, చర్మ సమస్యలు, నొప్పులు, ఊపరితిత్తులు వంటి సమస్యలను పరీక్షలు చేసి ఉచితంగ మందులను వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచు సింగం అంజనేయులు, కార్యదర్శి శోభారాణి, కారోబార్ నర్సింహ్మాగౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు. ఈ ఆరోగ్య శిబిరంలో 128మందికి వైద్య పరీక్షలు చేసినట్లు, అవసరం ఉన్న 42మందికి మెడిసిటీ హాస్పిటల్‌కు రెఫర్ చేయటం జరిగిందని వైద్యులు పేర్కొన్నారు. ఉచితంగ ఆపరేషన్లు చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో డాక్టర్లు అభిషేక్, వరుణ్, సౌరబ్, నిశాంత్, మార్కెటింగ్ ఇన్‌చార్జి కుమారస్వామి, సాయి,సుకేశ్, కల్పన, పలువురు పాల్గొన్నారు.

## దేవుళ్ల బొమ్మలు ఉన్న టపాసులను కాల్చొద్దు

### బిజెపి మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్

**కేశంపేట, అక్టోబరు 24, ప్రభాతవార్త** ఎంతో భక్తిశ్రద్ధలతో దేవుళ్లను పూజించే హిందువులం దేవుళ్ల బొమ్మలు ఉన్న టపాసులను కాకర్లను కాల్చొద్దని అలా కాల్చడం మన హిందూ జాతికే అవమానకరమని లక్ష్మీ బాంబులు గణేష్ చక్ర వంటి బాంబులతో మనహిందూ దేవుళ్ల చిత్రపటాలు ఉన్న క్రాకర్లను అమ్మ వద్దని బిజెపి కేశంపేట మండల అధ్యక్షుడు రొల్లు రఘురాంగౌడ్ తెలిపారు.

## మృతుడి కుంటుంబానికి ఆర్థిక సాయం

**తలకొండపలి,అక్టోబరు 24, ప్రభాతవార్త** కావలి కృష్ణయ్య గట్టిఇప్పలపల్లి గ్రామ పూర్వపు వీఆర్‌ఏగా ఉండి ప్రస్తుతం మిషన్ భగీరథలో విధులు నిర్వహిస్తూ 18-102024 రోజున మరణించడం జరిగింది. వారి కుటుంబానికి సహాయం నిమిత్తం తలకొండపల్లి మండలం పూర్వపు వీఆర్‌ఏలుగా ఉండి ప్రస్తుతం వివిధ శాఖల్లో పనిచేస్తున్న వారు కృష్ణయ్య కుటుంబానికి 10,500 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో రమేష్‌గట్టు ఇప్పలపల్లి మల్లేష్ చంద్రమౌళి పాండు తదితరులు పాల్గొనడం జరిగింది.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు

ఝరాసంగం, అక్టోబరు 24, ప్రభాతవార్త: ప్రభుత్వం నిషేధించిన గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని అరెస్టుచేసి కేసు నమోదుచేసి రిమాండ్‌కు తరలించినట్లు సిఐ జక్కుల హనుమంతు, ఎస్ఐ నరేష్‌లు తెలిపారు. గురువారం ఝరాసంగం పోలీసు ఠాణాలో ఏర్పాటుచేసిన విలేఖరుల సమావేశంలో హనుమంతు, నరేష్ ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. మండలంలోని బర్దిపూర్ గ్రామంలోని దత్తగిరి ఆశ్రమం సమీపంలో బుధవారం రాత్రికి వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటుగా మండలం లోని బోపన్‌పల్లి గ్రామానికి చెందిన మ్యాతరి అనిల్ (26) కర్ణాటకలోని బీదర్ పట్టణ శివారు గ్రామమైన షాపూర్ నుంచి ఎండు గంజాయిని (1295 గ్రాములు) తరలిస్తుండగా అను మానం వచ్చి తనిఖీ చేయగా గంజాయి తరలింపు గుట్టు రట్టయిందన్నారు. నిందితుడిని అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించామన్నారు. ఎండుగంజాయినితో పాటు సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. నిందితుడు కర్ణాటకలోని షాపూర్ గేటు వద్ద బీదర్‌కు చెందిన పునిత్, జాఫర్ అలీల వద్ద గంజాయి కొనుగోలు చేసినట్లు వివరించారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి

### మరొకరికి తీవ్రగాయాలు

**శామీర్‌పేట, అక్టోబరు 24, ప్రభాతవార్త**

శామీర్‌పేట-బాబగూడ గ్రామాల మధ్య జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతిచెందగ, మరొకరికి తీవ్రగాయాలు అయినట్లు శామీర్‌పేట పోలీసులు పేర్కొన్నారు. బైక్‌పై వెళ్తూ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న విద్యుత్ స్థంభంను డీకొనటంతో ఒకరు మృతిచెందగ, మరొకరికి తీవ్రగాయాలు అయ్యాయి. శామీర్‌పేట పోలీసుల కథనం ప్రకారం నగరంలోని బొల్లారంలోని రిసాలాబజార్ ప్రేమ్‌నగర్‌కు చెందిన బ్రహ్మయ్య (44), మరొకరు నర్సింహ్మా అనే ఇద్దరు కలిసి బొల్లారం నుంచి బాబగూడ వైపున బైక్‌పై పని నిమిత్తం వెళ్తున్నట్లు పోలీసులు తెలిపారు. బాబగూడ చేరువలోకి చేరగానే బైక్ అదుపు తప్పి విద్యుత్ స్థంభంను ఢీకొనటంతో బైక్ మీద ఉన్న ఇద్దరు కిందపడిపోయినట్లు తెలిపారు. అయితే బ్రహ్మయ్యకు చాతిమీద గాయాలు తీవ్రంగ ఉండటంతో వెంటనే హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించగ బ్రహ్మయ్య ను డ్యూటీ డాక్టర్ పరిరీక్షించి బ్రహ్మయ్య అప్పటికే మృతిచెందినట్లు తెలిపారని పోలీసులు తెలిపారు. ఇక నరసింహకు కూడ గాయాలు అయినట్లు వారు తెలిపారు. శామీర్‌పేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కులు అందచేసిన ఎమ్మెల్యే

**జహీరాబాద్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** జహీరాబాద్ పట్టణానికి చెందిన 9 మంది లబ్దిదారులకు 2లక్షల 74వేల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు అందచేశారు. పట్టణంలోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో గడివీధికి చెందిన అడివయ్యకు 27వేలు, రామ్‌నగర్ వీధికి చెందిన తుకారాంకు 48వేలు, అల్లీపూర్‌కు చెందిన సాం ప్రజ్వల్‌కు 12వేల 5వందలు, ఫ్రెండ్స్ కాలనీకి చెందిన రజియా బేగంకు 20వేలు, చిన్న హైద్రాబాద్‌కు చెందిన తుక్కమ్మకు 33వేలు, ఆనంద్‌నగర్‌కు చెందిన జమీల్‌కు 13వేల 5వందలు, హమాలి కాలనీకి చెందిన వంశీకృష్ణకు 33వేలు, గాంధీనగర్‌కు చెందిన ఆరిఫాబేగంకు 33వేల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మాణిక్‌రావు అందచేశారు. కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షులు బండి మోహన్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మహిళా నాయకురాలు పద్మజ సత్యం ముదిరాజ్, ముర్తుజా, రామ్‌నగర్ టేకుమట్ల గణేష్, చంద్రయ్య, లవన్, సందీప్, ఫాహీమ్, పాండు ముదిరాజ్, బిక్కు నాయక్, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.6.70 లక్షలకు కొత్తపల్లి రైసు మిల్లు

**పాపన్నపేట, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని కొత్తపల్లి రైతుసేవాసహకార సంఘం ఆధ్వర్యంలోని రైసుమిల్లును గురువారం వేలం (ఏడాది పాటు నడుపుకునేందుకు) వేశారు. వేలంలో పలువురు వ్యాపారులు పాల్గొని వేలంపాటలో పోటీపడ్డారు. చివరగా 6లక్షల 70వేల రూపాయలకు ఏడాదిపాటు నడుపుకునేందుకు రైసుమిల్లును పాండురంగం దక్కించుకున్నారు. వేలంపాటలో 9మంది మిల్లర్లు పోటీపడ్డారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ త్యార్ల రమేష్ గుప్తా, సీఈఓ వెంకటేశ్వర్లు, కో-ఆపరేటివ్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఫయాజుద్దీన్, డైరెక్టర్లు, సీనియర్ అసిస్టెంట్ రవి, మాజీ జడ్పీటిసి సభ్యులు మల్లప్ప, మిల్లర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఓపెన్ గడువు పొడిగింపు

**పాపన్నపేట, అక్టోబరు 24, ప్రభాతవార్త:** ఓపెన్ టెన్త్, ఇంటర్ పరీక్షల ఫీజు చెల్లించేందుకు గడువును పొడిగించినట్లు ఓపెన్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ మహేశ్వర్, అసిస్టెంట్ కో-ఆర్డినేటర్ రియాజ్‌లు తెలిపారు. సెప్టెంబరు 20వ తేదీ వరకు ఫీజు చెల్లింపు గడువు ఉండగా, 200 రూపాయల ఫైన్‌తో ఈ నెల 30వ తారీఖువరకు ఫీజు చెల్లించుకునే అవకాశం కల్పించినట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు 9912335581కు లేదా పాపన్నపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంప్రతించాలన్నారు.

## అత్నూర్‌లో దత్తాత్రేయుడికి ప్రాణప్రతిష్ఠ

**న్యాల్‌కల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండలంలోని అత్నూర్ గ్రామం ఆధ్యాత్మిక శోభతో విరాజిల్లుతోంది. గ్రామంలో నూతనంగా నిర్మించిన ఆలయంలో దత్తాత్రేయస్వామి విగ్రహానికి ప్రాణప్రతిష్ఠ పూజా కార్యక్రమాలు నేత్ర పర్వంగా కొనసాగుతున్నాయి. వేద బ్రాహ్మణులు వేదమంత్రాలు వల్లిస్తుండగా పూజా కార్యక్రమాల్లో గ్రామంలోని భక్తులు భక్తిశ్రద్ధలతో పాల్గొంటున్నారు. గ్రామం దిగంబరా దిగంబరా శ్రీపాద వల్లభ దిగంబరా నామస్మరణతో మారు మ్రోగుతోంది. ఆడపడుచులు తమ పిల్లాపాపలతో గ్రామానికి చేరుకోవడంతో గ్రామం ఆడపడుచులతో సందడిగా మారింది. ఈ నెల 25న గ్రామంలో స్వామివారికి పల్లకిసేవ నిర్వహిం చనున్నట్లు నిర్వాహకులు పేర్కొన్నారు.

## పిసిసి అధ్యక్షుడికి శుభాకాంక్షలు

**మనూర్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్‌ను మెదక్ జిల్లా ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ కమిటిసభ్యులు రాజు నాయక్, మాజీ ఎంపిటిసి ఫోరం అధ్యక్షులు రవీందర్ రవినాయక్, యాచారం శ్రీను నాయక్, గంధారిలు గురువారం మర్యాద పూర్వకంగా కలుసుకుని శాలువాతో సత్కరించి పూలబొకేను అందించి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ బలోపేతానికి తమవంతు సహకారం అందిస్తామని మహేశ్వర్‌గౌడ్‌కు హామీ ఇచ్చారు.



## మట్టి-ఇసుక తొలగింపులతో ప్రమాదాలు

**రామాయంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సి పాలిటీ కేంద్రంలో సిద్ధిపేట చౌరస్తా వద్ద రహదారిపై ఉన్న చెత్తా చెదారాన్ని, మట్టిని తొలగించారు. జనతా హోటల్ నుండి సిద్దిపేట చౌరస్తా వరకు ప్రధాన రహదారిపై ఇరుపక్కల ఇసుకతో పాటు మట్టి పేరుకుపోయింది. ఈ రహదారి వెంట వెళ్లే ద్విచక్ర వాహనదారులు ప్రతిరోజు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పెద్దపెద్ద వాహనాలు వెళ్లడం, దీంతో దుమ్ము రేగడం, వెనుక ఉన్న ద్విచక్ర వాహనదారుల కళ్లల్లో మట్టి పడడంతో ఒక సందర్భంలో ప్రమాదాలు కూడా జరిగాయి. సిద్ధిపేట చౌరస్తా వద్ద దుమ్మురేగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభాతవార్త విలేకరి స్థానిక మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ దృష్టికి తీసుకుపోవడంతో ఆయన స్పందించి గురువారం ఉదయం మున్సిపల్ కార్మికులను అక్కడికి పంపించి, చెత్తా చెదారాన్ని తొలగించారు. దీంతో కొంతవరకు సమస్య తీరినట్లు అయింది.

## సిపిఎం పార్టీ జిల్లా నేత మృతి

**రామాయంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** రామాయంపేట మున్సి పాలిటీ పరిధిలోని గొల్పర్తి గ్రామానికి చెందిన సిపిఎం పార్టీ నాయకుడు లింగొల్ల సత్యం గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ బుధవారం సాయంత్రం చనిపోయాడు. గతంలో సత్యం సిపిఎం పార్టీలోను, సిఐటియూలో అనేక ఉద్యమాలలో పనిచేశాడు. అలాగే సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యునిగా కూడా ఆయన పనిచేశారు. అదేవిధంగా కార్మిక సంఘాలలో కార్మికుల కోసం, అంగన్వాడి సమస్యల కోసం జరిగిన ఉద్యమాలలో పాల్గొన్నారు. ప్రజాసమస్యల కోసం పోరాటం చేసిన కామ్రేడ్‌గా రామాయంపేట మండలంలోనే కాకుండా జిల్లాలో ఆయన అలుపెరుగని పోరాటాలు చేశారని, ఆయన చేసిన సేవలు మరువలేమని పార్టీ నాయకులు తెలిపారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారు. బీడీ కార్మికుల సమస్యల కోసం జరిగిన ఆందోళనలు, ప్రభుత్వవ్యతిరేక ఉద్యమంలో ఆయన ప్రజలపక్షాన ముందు నిలబడి నడిపించేవారని ప్రజలు చెబుతున్నారు. అసంఘటిత కార్మికులకు బాసటగా నిలిచి లేబర్ ఐడి కార్డులు, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించుటలో ఆయన చేసిన కృషి అనన్య సామాన్యమైనదని తోటి కార్మికులు తెలిపారు. ఆయన మరణం పీడిత అసంఘటిత కార్మికులకు, పార్టీకి తీరని లోటని పలువురు వ్యాఖ్యానించారు.

## డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభం

**రామాయంపేట మున్సిపాలిటీ, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** రాష్ట్ర స్థాయి వ్యవసాయ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గురువారం రామాయంపేట వ్యవసాయ డివిజన్ పరిధిలో డిజిటల్ క్రాప్ సర్వే ప్రారంభించినట్లు రామాయంపేట ఇంఛార్జ్ సహాయవ్యవసాయ సంచాలకులు రాజ్‌నారాయణ తెలిపారు. ఈ సందర్భంగా రామాయంపేటలో నిర్వహిస్తున్న డిజిటల్ క్రాప్ సర్వేను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రామా యంపేట వ్యవసాయ డివిజన్ వ్యాప్తంగా 14 క్లస్టర్లలో వ్యవసాయ విస్తీర్ణాధికారులు క్షేత్రస్థాయిలో రైతుల యొక్క సర్వే నంబర్లు, సబ్ డివి జన్లవారీగా డిజిటల్ పంట నమోదు కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. ప్రత్యేకంగా రూపొందించినటువంటి యాప్ ద్వారా డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఏర్పడినటువంటి వివిధ సాంకేతికపరమైన ఇబ్బందులను ఉన్నతస్థాయి అధికారులకు తెలియ జేయడం జరుగుతుందని పేర్కొన్నారు. తద్వారా క్లస్టర్‌వారీగా మండలాల వారీగా ఎంత విస్తీర్ణంలో పంటలు పండిస్తున్నారు, దిగుబడి అంచనా, వచ్చే సీజన్‌కు సంబంధించి ఎరువులు, విత్తనాల ప్రణాళిక చేసుకోవడానికి ఈ సర్వే ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు.

## ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలి

**నర్సాపూర్ అక్టోబర్ 24. ప్రభాతవార్త:** ఉపాధ్యాయులు సమయ పాలన పాటించాలని ఈ మేరకు సమయ పాలన పాటించకపోతే చర్యలు తప్పవని మండల విద్యాధికారి తారాసింగ్ అన్నారు. గురువారం నర్సాపూర్ పట్టణంలోని ఎంఈఓ కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలన్నారు. నర్సాపూర్ మండలవ్యాప్తంగా కొత్తగా 7 మంది ఉపాధ్యాయులు రాగా మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయ సీట్లు భర్తీ అయినట్లు తెలిపారు. ప్రైవేటు, ప్రభుత్వ పాఠశా లల్లో ఏవైనా సమస్యలు తమదృష్టికి తెస్తే, వాటి పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. అలాగే ప్రతి పాఠశాలను నిరంతరం సందర్శిస్తామని అన్నారు.

# కొన్యాల రహదారికి మహర్దశ

## సిఆర్ఆర్‌లో రూ.2.10కోట్లు మంజూరు-రోడ్డు నిర్మాణంతో తీరనున్న ఇక్కట్లు



గుంతల మయంగా మారిన చౌటకూరు-కొన్యాల రోడ్డు దృశ్యం

**చౌటకూరు, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన చౌటకూరు నుంచి హత్నూర మండలం కొన్యాల, దౌల్తాబాద్ నర్సాపూర్, ప్రాంతాలకు వెళ్లే రోడ్డు నిర్మాణానికి సిఆర్ఆర్ పథకంలో రూ.2.10 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. రోడ్డు నిర్మాణ పనులు పూర్తయితే నర్సాపూర్ వెళ్లేందుకు ఏకంగా 20 కిలోమీటర్ల దూరప్రయాణ భారం తగ్గనుంది. అనేక సంవత్సరాలుగా బండ్ల బాటగా పిలిచే ఈ మూడు కిలోమీటర్ల దారిలో గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఫార్మేషన్ రోడ్డు వేసి కంకర రోడ్డుగా నిర్మాణం చేశారు. శాసనసభ ఎన్నికల సందర్భంగా చౌటకూరు గ్రామస్థులు రోడ్డును శాశ్వత దహదారిగా ఏర్పాటు చేస్తే కలిగే ప్రయోజనాలపై కాంగ్రెస్ అభ్యర్థి సి.దామోదర్ రాజనర్సింహ్ దృష్టికి తీసుకుపోగా, శాసనసభ తలుపులు తట్టేలా చేస్తే రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయిస్తానని దామోదర్ రాజనర్సింహ్ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రమంత్రి బాధ్యతలు నిర్వహిస్తున్న దామోదర్ రాజనర్సింహ్ రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంలో సఫలీకృతులయ్యారు.

### తగ్గనున్న 20 కిలోమీటర్ల దూర ప్రయాణం

ధన్‌రాస్తా రహదారిగా మారితే చౌటకూరు గ్రామ స్థులతో పాటు పుల్కల్ మండలంలోని పలు గ్రామాల ప్రజలకు ఎంతగానే ఉపయోగకరంగా ఉంటుంది. కొన్యాల మీదుగా హత్నూర, దౌల్తా బాద్, నర్సాపూర్ ప్రాంతాలకు వెళ్లేందుకు సంగా రెడ్డి, జోగిపేటల మీదుగా ప్రయాణించాల్సి ఉండేది. అందోలు-నర్సాపూర్ శాసనసభ నియో జకవర్గాలకు కనెక్టివిటీ ఉండే విధంగా చౌటకూరు- హత్నూర మండలం కొన్యాల గ్రామశివారులో 10 ఏళ్ల కిందట మంజీర నదిపై వంతెనను నిర్మిం చారు, అయితే చౌటకూరు గ్రామ శివారు భూములు ఈ ధన్‌రాస్తాకు ఇరువైపులా మంజీర నది వరకు విస్తరించి ఉన్నాయి. వ్యవసాయ పను లకు వెళ్తున్న రైతులు, రైతు కూలీలతో పాటు ఇతర ప్రాంతాల ప్రజలు సైతం అవస్థలు పడుతూ వస్తున్నారు. చౌటకూరు నుంచి నర్సాపూర్ వెళ్లాలంటే సంగారెడ్డి వరకు 20 కిలోమీటర్లు ప్రయాణించి అక్కడి నుంచి మరో 30 కిలోమీటర్లు ప్రయాణించాల్సి ఉంది. 25ఫీట్ల రోడ్డుకు ఇరు వైపులా ఆరు ఫీట్ల చొప్పున వెడల్పుచేసి కంకర తొక్కించి డాంబరు రోడ్డుగా మార్చనున్నారు.

### పెరగనున్న భూముల ధరలు

ధన్‌రాస్తా రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే చౌటకూరు గ్రామ శివారులోని భూముల ధరలు అమాంతం పెరిగే అవకాశాలు ఉన్నాయి. 161వ జాతీయరహదారికి ఆనుకుని ఉన్న వ్యవసాయ భూముల ధరలు ఇప్పటికే ఆకాశానికి అంటుకుని ఉన్నాయి. పుల్‌కల్ మండలంలోని కోడూరు, గొంగ్లూర్ గ్రామాల రోడ్డుకు నిధులు మంజూర య్యాయి. కోడూరు నుంచి కోడూరు తండా, బొమ్మారెడ్డిగూడెం, హన్మానాయక్ తండా, లక్ష్మీ సాగర్ గ్రామాల మీదుగా కొండారెడ్డిపల్లి చౌరస్తా వరకు 7 కిలోమీటర్లు రోడ్డు పునరుద్ధరణకు 4.69 కోట్ల రూపాయలు మంజూరయ్యాయి. గొంగ్లూరు గ్రామం నుంచి గిరిజన తండా వరకు 1.4 కిలో మీటర్ల రోడ్డు పునరుద్ధరణకు 98లక్షల రూపా యలు మంజూరయ్యాయి.

### అత్యవసర పనులకు ప్రాధాన్యత...

ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో అత్యవసర పనుల నిర్మాణానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సి. దామోదర్ రాజనర్సింహ్ పేర్కొన్నారు. గత బిఆర్ఎస్ హయాంలో నియోజకవర్గంలో ఎక్కడా కొత్తరోడ్డు నిర్మాణం చేసిన పాపాన పోలేదన్నారు. రహదారుల పునరుద్ధరణకు నిధులు మంజూరు చేయించామన్నారు. ఎన్నికల సందర్భంగా చేసిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు.

### కల నెరవేరింది-చౌటకూరు రైతు...

ధన్‌రాస్తా పూర్తిగా ధ్వంసం కావడంతో అటుగా వ్యవసాయ పొలాలకు వెళ్లేందుకు పడరాని పాట్లు పడుతూ వస్తున్నామని, రోడ్డు నిర్మాణానికి మంత్రి దామోదర్ రాజనర్సింహ్ నిధులు మంజూరు చేయించడం ఆనందంగా ఉందని, ఎన్నాళ్లగానో కలలుగన్న నిధుల మంజూరుతో తమ కలలకు సాకారం కల్గిందని ఆనందం వ్యక్తం చేశారు.

### మంత్రి కృషితోనే నిధులు మంజూరు...

రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖామంత్రి సి.దామోదర్ రాజనర్సింహ్ కృషి మూలంగానే రహదారి నిర్మా ణానికి నిధులు మంజూరయ్యాయని చౌటకూరు గ్రామ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు వర్కల రమేష్ ఆనందం వ్యక్తంచేశారు. రోడ్డు నిర్మాణం పనులు పూర్తయితే ఈ ప్రాంతంలో మరింత అభివృద్ధి చెందుతుందన్న ఆశాభావం వ్యక్తంచేశారు. రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి దామోదర్ రాజనర్సింహాకు, నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యాకమిషన్ సభ్యుడి ఎంపికపై హర్షం



చారకొండ వెంకటేశ్‌ను శాలువాతో సత్కరిస్తున్న ఒగ్గు మహేశ్

**ఆమనగల్లు, అక్టోబరు 24, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర విద్యా కమిషన్ సభ్యుడిగా చారకొండ వెంకటేశ్ నియమితులైన సంధర్భంగా ఆమనగల్లు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఒగ్గు మహేశ్, సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం హైదరాబాద్‌లో కమిషన్ సభ్యుడు వెంకటేశ్ నివాసంలో ఆయనను మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. అనంతరం వారు శాలువాతో సత్కరించి అభినందించారు. తెలంగాణలో విద్యావనరులను పెంపొందించి పేద, మధ్యతరగతి వర్గాల ప్రజలకు మేలు చేకూర్చాలని, అక్ష్యరాస్యత శాతం పెంచడానికి కృషి చేయాలనివారు కోరారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు సురేష్‌నాయక్ ఉన్నారు.

## యాదవ సదర్ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి



సమావేశంలో మాట్లాడుతున్న యాదవ సంఘం నేతలు

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు24)** రంగారెడ్డి జిల్లా నియోజకవర్గ స్థాయి యాదవ సదర్ సమ్మేళనం సన్నాహక సమావేశాన్ని ఫరూఖ్‌నగర్ మండల సింగిల్ విండో చైర్మన్ ధారమోని బక్కన్న యాదవ్ అధ్యక్షతన స్థానిక మల్లికార్జున మినీ ఫంక్షన్‌హాల్‌లో గురువారం నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి పలువురు మాట్లాడుతూ యాదవుల సంస్కృతి, సాంప్రదాయాలను భక్తి శ్రద్ధలతో జరుపుకునే పండగ అని, ప్రతి సంవత్సరం దీపావళి తర్వాత జరిగే ఈ సదర్ కార్యక్రమం దేశవ్యాప్తంగా జరుగుతుందని, ఈసాంప్రదాయాన్నిగత సంవత్సరాలుగా షాద్‌నగర్ పట్టణంలో నిర్వహిస్తున్నామని తెలి పారు. ఈ సంవత్సరం కూడా యాదవుల ఐక్యతను చాటే విధంగా నియోజకవర్గంలోని ఆరుమండలాల యాదవులు పాల్గొనే విధంగా వారితో చర్చించడానికి ఈ సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు వివరించారు. నవంబర్ 10న ఆదివారం సాయంత్రం పట్టణ ముఖ్య కూడలిలో సదర్ నిర్వహించనున్నట్లు తెలిపారు. యాదవులు పార్టీలకు అతీతంగా పాల్గొని సదర్‌ను విజయవంతం చేయాలని కోరారు. గడ్డం శ్రీనివాస్ యాదవ్, నడికూడ రఘునాథ్ యాదవ్, నడికూడ యాదగిరి యాదవ్, జంగ నర్సింహులు యాదవ్, తుమ్మల నరసింహ్మా యాదవ్, షాబాద్ మల్లేష్ యాదవ్, బాతుక దేవేందర్ యాదవ్, మెండె కృష్ణ యాదవ్, ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్, నక్క బాల్‌రాజ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మన్నెనారాయణయాదవ్, పద్మారం వెంకటేష్ యాదవ్,కాగులపరంధాములుయాదవ్, దోర్న ప్రవీణ్‌యాదవ్ పాల్గొన్నారు.

## నాణ్యమైన సరుకులను అందించాలి
### ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి



మాట్లాడుతున్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**షాద్‌నగర్, ప్రభాతవార్త, (అక్టోబరు 24) :** ప్రజలకునాణ్యమైన సరుకులను చౌకధరలకు అందించే విధంగా వ్యాపారస్తులు ముందుకు పోవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్ ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొన్నారు. రెడ్ రోజ్ గ్రూప్స్ చైర్మన్ సయ్యద్ హమీదుద్దిన్ మార్ట్‌ను ప్రారంభించిన అన ంతరం వినియోగదారులకు నాణ్యమైన వస్తువులను అందించడమే ధ్యేయంగా రెడ్ రోజ్ షాపింగ్ మార్ట్‌లను విస్తృత పరుస్తున్నట్లు తెలిపారు. టీయూడబ్ల్యుజే 143 రాష్ట్ర నాయకులు ఖాజాపాష (కేపీ), నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ జంట నగరాల్లో ఇది నాల్గవ మార్ట్ అని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మార్ట్‌లను ఏర్పాటు చేసి అందుబాటులోకి తేవడం సంతోషకరమన్నారు. ఇలాంటి మార్ట్‌ల ద్వారా చాలా మందికి ఉపాధి అవకాశాలు కలుగుతున్నాయని, రెడ్ రోజ్ వ్యాపార సంస్థలు మరింత వృద్ధి చెందాలని ఆకాంక్షించారు. మున్సిపల్ చైర్మన్ నరేందర్, ప్రముఖ రియల్టర్ సయ్యద్ ఇబ్రహీం, పీసీసీ సభ్యులు మహ్మద్ అలీఖాన్ బాబర్, యువ నాయకులు ముబారక్ ఖాన్, సయ్యద్ మునావర్, రెడ్ రోజ్ గ్రూప్ మేనేజింగ్ సీఈవో జీషానుద్దిన్, డైరెక్టర్ మహ్మద్ మిస్బావుర్ రహమాన్, మహ్మద్ ఆసీఫ్, అబూ అహ్మల్, ఆషియానా గ్రూప్స్ అధినేత యూసూఫ్ బామాస్, ఎంఐఎం అధ్యక్షుడు గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఆర్‌ఎఫ్ చెక్కును అందచేసిన ఎమ్మెల్యే

**మనూర్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మనూర్ గ్రామానికి చెందిన సుగుణమ్మ అనారోగ్యానికి గురికావడంతో మెరుగైన కార్పోరేట్ చికిత్స అందుకునేందుకు 14వేల 5వందల రూపాయల సిఎంఆర్‌ఎఫ్ చెక్కును మాజీ ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్‌రెడ్డి గురువారం అందచేశారు. కార్యక్రమంలో బిఆర్‌ఎస్ మండల అధ్యక్షులు విఠల్‌రావు పాటిల్, మాజీ జడ్పీటిసి సభ్యులు రవీందర్ నాయక్, మాజీ సర్పంచ్‌లు సంగప్ప, పండరి, కురుమ సంఘం తాలుకా ఉపాధ్యక్షులు మల్గొండ, నాయకులు మన్నాన్, అంబాదాస్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి పార్టీ సభ్యత్వానికి అపూర్వ స్పందన

**నర్సాపూర్ అక్టోబర్ 24. ప్రభాతవార్త:** నర్సాపూర్ మండలంలోని గ్రామా లలో బిజెపి పార్టీ సభ్యత్వానికి అపూర్వస్పందన లభిస్తుందని బిజెపి నాయకులు మురళీధర్‌గౌడ్ అన్నారు. గురువారం నర్సాపూర్ మండల పరిధిలోని రెడ్డిపల్లి గ్రామంలో బిజెపి నాయకుల అధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని బిజెపి నాయకులు మురళీధర్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని సభ్యత్వ సరళిని పరిశీలించారు. బిజెపి నాయకులు గ్రామాల్లో పర్యటిస్తూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమపథకాలను ప్రజలకు వివరిస్తు సభ్యత్వాన్ని సేకరిస్తున్నారని తెలిపారు.

## విద్యుత్ షాక్ తగిలి రైతు మృతి

**రామాయంపేట, అక్టోబర్ 24, ప్రభాతవార్త:** రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్ గ్రామంలో విద్యుత్ షాక్‌తో యువరైతు మృతిచెందిన సంఘటన చోటుచేసుకుంది. ఝాన్సీలింగాపూర్ గ్రామానికి చెందిన చాకలి నాగరాజు (38) అనే యువకుడు గురువారం ఉదయం తన వ్యవసాయ పొలం బోరు వద్దకు వెళ్లడం జరిగింది. పొలం వద్ద విద్యుత్ తీగ తెగిపోవడంతో స్టాలర్ సరిచేస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి ఇద్దరు కుమారులు,కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై బాలరాజ్ కేసు నమోదు చేసుకున్నారు.

# దిన దినం ప్రాణగండం అభివృద్ధికి ఆటంకం

**నవాబుపేట అక్టోబరు 24, ప్రభాతవార్త:** మండల పరిధిలోని మూబారక్‌పూర్ గ్రామస్తులు దినదినంప్రాణగండంగా జీవిస్తున్నారు. అనడంలో అతిశయోక్తిలేదు. గ్రామానికి అనుకుని సికింద్రాబాద్ ముంబాయి రైల్వేలైను పట్టాలు ఉన్నాయి. కొద్దిదూరంలో గ్రామానికి మరో వైపు మూసినది ప్రవహిస్తోంది. ఈ నేపథ్యంలో గ్రామానికి రవాణ పరమైన ఇబ్బందులు పొంచి ఉన్నాయి. అయితే గ్రామానికి చెందిన వ్యవసాయ భూమి మూడువంతులు మూసి నది అవతలివైపు ఉంది. దీంతో రైతులు విధిలేని పరిస్థితిలో మూసి వాగు దాటి వ్యవసాయ పనులను చేసుకుంటూ జీవనం సాగిస్తున్న తరుణంలో వర్షాకాలంలో వారు తీవ్రఇబ్బందులు పడుతూ మూసినది దాటుతూ ప్రాణాలు కోల్పోయిన ఘటనలు కోకొల్లలుగా ఉన్నాయి. అదే విధం గా పశువులైతే లెక్కలేనన్ని నీటిప్రవాహంలో కొట్టుకుపోయాయి. ఈ నేపథ్య ంలో ఎట్టకేలకు మూసినదిపై ఏమ్మెల్యే కాలెయాదయ్య, మాజీ ఎమ్మెల్సీ కొంపల్లి యాదవ రెడ్డిల కృషితో వంతెన నిర్మాణం చేశారు. గత సంవత్సరం నుండి ఈ వంతెనపై రాకపోకలు కొనసాగుతున్నాయి. రైతులకు మంచి రావాణ సౌకర్యం ఏర్పడింది. అయితే ఈ బ్రిడ్జి మీదుగా ఇతర గ్రామాలకు వెళ్ళడానికి వీలుగా సరైన రోడ్డు నిర్మాణం చేయాల్సిన అవసరం ఉన్నదని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

గ్రామానికి భారీ వాహనాలు రావాలంటే ఇతర గ్రామాలతో రోడ్డును అనుసంధానం చేయాల్సాన అవసరం ఉన్నదని వారు భావిస్తున్నారు. ఈ గ్రామం నుండి పర్వేద, గుబ్బడి ఫత్తేపూర్ గ్రామాలను అనుసంధానం చేయడానికి ఆస్కారం ఉన్నదని వారు అంటున్నారు. ప్రస్తుతం కంకర రోడ్డుగా ఉన్నదని పూర్తిస్థాయి బీటీ రోడ్డు నిర్మాణం చేయించాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా రైలు పట్టాలకు అండర్ గ్రౌండ్ బ్రిడ్జీ నిర్మాణం చేయిస్తే గ్రామానికి పూర్తిస్థాయి రవాణ పరమైన సౌకర్యం ఏర్పడుతుందని వారు అభిప్రాయం వ్యకం చేస్తున్నారు.ఇటీవల ఎంపీ కొండా విశ్వేశ్వరరెడ్డిని కలిసి వినతి పత్రం



రైలుపట్టాల క్రిందనుండి ఇబ్బందిగా రాకపోకలు సాగిస్తున్న ఇరుకైన బ్రిడ్జీ

కూడా అందజేసినట్లు వారు తెలిపారు. రైలు పట్టాలకు ఇరువైపుల గ్రామ నివాసాలు ఉన్నాయని రాకపోకలకు పట్టాలు యమపాశాలుగా తయారైయ్యాయని వారు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే భారీగా ప్రాణనష్టం జరిగిందని వారు తెలిపారు.

ఇకనైనా ఉన్నత అధికారులు స్పందించి అండర్ గ్రౌండ్ బ్రీడ్జీ నిర్మాణం చేయించి రవాణ సౌకర్యంతో పాటు ప్రాణనష్టాన్ని నివారించాలని కోరుతున్నారు. రవాణ సౌకర్యం లేక గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతునట్లు చెప్పారు. అభివృద్ధికి ఆటంకంగా మారిందని వారు విచారం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయండి

### -ఎమ్మెల్యేకు కేఎన్‌ఆర్ సేవా దళం వినతి



ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేస్తున్న కేఎన్‌ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షుడు మెకానిక్‌బాబా, ప్రతినిధులు


**ఆమనగల్లు, అక్టోబర్24, ప్రభాతవార్త:** ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేయాలని కేఎన్‌ఆర్ సేవా దళం సభ్యులు స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కేఎన్‌ఆర్ సేవాదళం వ్యవస్థాపక అధ్యక్షులు మెకానిక్‌బాబా, జిల్లా ప్రతినిధి విజయ్‌రాథోడ్, తాళ్ళ రవిందర్‌ల ఆధ్వర్యంలో గురువారం ఎమ్మెల్యే నివాసంలో ఆయనను కలుసుకుని వినతిపత్రం అందజేశారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతూ ఆమనగల్లు, తలకొండపల్లి, మాడ్గుల, కడ్తాల మండలాల ప్రజలు ఆర్టీఓ, సబ్ రిజిస్ట్రార్,సబ్ ట్రెజరరీ, ఏసీపీ కార్యాలయాల సేవలు పొందాలంటేసుధీర్ఘప్రయాణం చేయవలసి వస్తుందని వివరించారు. ఆమనగల్లు, కడ్తాల, తలకొండపల్లి మండలాల ప్రజలు ఆర్టీఓ కార్యాలయ సేవలు, ఏసీపీ సేవలకు షాద్‌నగర్ ప్రాంతం, మాడ్గుల మండల ప్రజలు ఇబ్రహీంపట్నం పట్టణం, సబ్ రిజిస్ట్రార్, సబ్ ట్రెజరరీ సేవలకు మహేశ్వరం, ఇబ్రహీంపట్నంపై ప్రాంతాలపై ఆధారపడవలసి వస్తుందన్నారు.

ప్రయాణ భారంతోపాటు వ్యయప్రయసాలకు గురికావడమే కాకుండా, మహిళలు, వృద్దులు తీవ్ర ఇబ్బందులకు లోనవుతున్నారని విచారం వ్యక్తం చేశారు. పూర్వపు సమితి ఆమనగల్లులో ప్రభుత్వ డివిజన్ కార్యాలయాలు ఏర్పాటు చేస్తే వినియోగదారులకు దూరభారం తగ్గడమే కాకుండా సకాలంలో పనులను చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. ప్రజాడిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని నాలుగు మండలాలకు అనువైన ప్రాంతమైన ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజన్‌కార్యాలయాలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. మండల మాజీ వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి, కాంగ్రేస్‌పార్టీ శ్రేణులు ఉన్నారు.

# వైభవంగా శ్రీతిరుమలనాథ స్వామివారి రథోత్సవం

**పూడూరు,అక్టోబరు 24, ప్రభాతవార్త అక్టోబరు :** పూడూరు మండలం పరిధిలోని పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో జరుగుతున్న శ్రీ తిరుమల నాథస్వామి ఉత్సవ (జాతర)కార్యక్రమాల్లో భాగంగా మూడవరోజు గురువారం తిరుమలనాథరథోత్సవ కార్యక్రమం వైభవంగా జరిగింది.ఆలయ పీఠాధిపతులు వెంకటదాసులవారి అద్వర్యంలో జరిగిన శ్రీ స్వామివారి రథాన్ని లాగేందుకు వివిధ గ్రామాలనుండి వచ్చిన భక్తులు పోటీపడ్డారు.ఈ సందర్భంగా తెల్లవారుజామున 5గంటలకు ఆలయంనుండి ప్రారంభమైన స్వామివారి రథోత్సవం గ్రామంలో వీధివీధిన కలియ తిరుగుతూ మందగడ్డ వరకువెళ్లి 11గంటలప్రాంతంలో తిరిగి ఆలయానికి చేరుకుంది.ఈ సందర్భంగా స్వామివారి రథోత్సవకార్యక్రమంలో పాల్గొన్న భక్తులు అడుగడుగున దండకాలు వేస్తూ,గుమ్మడికాయ,కొబ్బరికాయలు కొడుతూ, భజనలు, కోలాటాలువేస్తూ స్వాగతం పలికారు. పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్‌రెడ్డితో కలిసి మాజీ ఎంపిపి మల్లేశం, పరిగి నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ మారుతీకిరణ్ బూనేటి, రాష్ట్రరెడ్డి సంఘంఅధ్యక్షుడు,కాంగ్రెస్ పార్టీ సీనియర్‌నాయకులు బద్దూరి వెంకటేశ్వంరెడ్డి తదితరులు వేరువేరుగా దర్శించుకొని శ్రీస్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన భజనమండలీలు పాల్గొని శ్రీ రాకంచెర్ల వెంకటదాసులవారి సంకీర్తనలు ఆలాపించారు.భక్తులు పెద్దఎత్తున హాజరై స్వామివారిని దర్శించుకున్నారు. దీంతో పెద్దఉమ్మెంతాల్ గ్రామంఅంతా తిరుమలనాథ స్వామివారి నామస్మరణతో మార్మోగింది.ఈ



పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో తిరుమలనాథ స్వామివారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి తదితరులు

సందర్భంగా పాల్గొన్న భక్తులకునిర్వాహకులు అన్నదాన కార్యక్రమాలు చేపట్టారు.శుక్రవారం స్వామివారి ఏకాంతసేవా, మానసపూజా కార్యక్రమాలతో ముగుస్తుందని నిర్వాహకులు తెలియజేశారు.

## మహిళలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యం
### మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ




**పెద్దేముల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** మహిళలు అభివృద్ధి చెందితేనే దేశాభివృద్ధి సాధ్యమని మండల ప్రత్యేక అధికారి సత్యనారాయణ అన్నారు. గురువారం పెద్దేముల్ మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య భవనంలో మండల మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు సమాఖ్య 16వ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అధికారి సత్యనారాయణ, యంపిడిఓ జర్నప్ప, ఏపిఎం బాలయ్య మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే మహిళా సమాఖ్య లక్ష్యమని అన్నారు. తీసుకున్న రుణాల ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, ఇంకా ఎక్కువ రుణం తీసుకోవడానికి ముందుకు రావడం హర్షనీయమని అన్నారు. దాదాపు 10 కోట్ల పొదుపు సంఘాలు ఉన్నాయని, తీసుకున్న రుణాలలో 100 శాతము రికవరి ఉన్నట్లుచెప్పారు. మహిళలు అన్ని రంగాలలో రాణించి ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు.మండల సమాఖ్య అధ్యక్షురాలు పి.అండాలమ్మ, ఉపాధ్యాక్షురాలు యశోద, కార్యదర్శి వి.అక్షయ, సహాయ కార్యదర్శి పద్మమ్మ, కోశాధికారి యస్.మంజుల,సీసీలు సత్యనారాయణ, యం.నర్సమ్మ,వెంకటేష్, అనంతయ్య, అకౌంటెంట్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు

## సమాజంలో పోలీసు పాత్ర ఎంతో కీలకం
### ..డిఎస్‌పి బాలక్రిష్ణరెడ్డి

**పెద్దేముల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** సమాజంలో పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, అది దృష్టిలో ఉంచుకొని ఉత్తమ పోలీస్‌గా ఎదగాలని తాండూరు డిఎస్‌పి బాలక్రిష్ణరెడ్డి ఆకాంక్షించారు. గురువారం పెద్దేముల్ పోలీస్‌స్టేషన్‌ను డిఎస్‌పి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా డిఎస్‌పిబాలక్రిష్ణరెడ్డి మాట్లాడుతూ ప్రజల ప్రాణాలు, ఆస్థులు కాపాడటంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని గుర్తుచేశారు.సమాజ శ్రేయస్సు కోసం ఎందరోపోలీసులు తమప్రాణాలను పణంగా పెట్టారని అన్నారు. సైబర్‌క్రైమ్, సీసీ కేమేరాలు, రొడ్డు భద్రత,ఆత్మహత్యలు తదితర విషయాలపై ప్రజలకుఅవగాహన కల్పించాలని ఎస్‌ఐ గిరికి సూచించారు. ప్రతి గ్రామంలో సీసీ కేమేరాల ఏర్పాటు చేసుకునేందుకు గ్రామస్థులకు అవగాహన కల్పించాలనిఅన్నారు. ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకొని, వారికి జవాబుదారిగా ఉండాలని సూచించారు.

## యశోద ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స



మేడ్చల్‌లో రోగి రామ్ సేవక్‌తో ప్లాస్టిక్ సర్జన్ శ్రీనివాస్, ఆస్పత్రి సిబ్బంది

**మేడ్చల్, అక్టోబరు 24. ప్రభాతవార్త :** సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రిలో అరుదైన శస్త్ర చికిత్స(ఆపరేషన్)ను విజయవంతంగా నిర్వహించి తెగిపోయి విడిపడిన చేతిని తిరిగి అతికించారు. మేడ్చల్ పట్టణంలో ఓ కళ్యాణ మండపంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యశోద ఆస్పత్రి వైద్యుడు జె ఎస్ శ్రీనివాస్ వెల్లడించిన వివరాల ప్రకారం మేడ్చల్ మండల సమీపంలోని తుర్కపల్లి గ్రామంలోని ఓ కంపనీలో సెప్టెంబర్ 24న కార్మికుడు రామ్ సేవక్ (21)కు పనిచేస్తుండగా ప్రమాదం జరిగి కుడి చేతి మణికట్టు వద్ద పూర్తిగా తెగిపోయి వేరు పడింది. సాయంత్రం 5 గంటలకు ప్రమాదం జరుగగా 6 గంటల వరకు అతనిని సికింద్రాబాద్‌లోని యశోద ఆస్పత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి తెగిపోయిన చేతిని ప్లాస్టిక్ కవర్‌లో ఉంచి ఫ్రిజ్‌లో నిల్వ చేశారు. ఆ వెంటనే రామ్ సేవక్‌కు అవసరమగు రక్తపరీక్షలు, ఎక్స్‌రేలు తదితర పరీక్షలు జరిపి ఆపరేషన్ చేయడానికి నిర్ధారించుకున్నారు. ప్లాస్టిక్ అండ్ కాస్మెటిక్ సర్జన్ డాక్టర్ జమ్ముల ఎస్ శ్రీనివాస్, ఆర్థోపిడిక్ సర్జన్ డాక్టర్ బ్రిజేష్ కిడియూర్, అనస్థీసియా నిపుణులు డాక్టర్ ప్రతీక్, నర్సింగ్ సిబ్బంది జ్యోత్స్నా, వరలక్ష్మి, జ్యోత్స్నా అలీ బృందం రాత్రి 8 గంటలకు అతనికి ఆపరేషన్ ప్రారంభించి ఏకదాటిగా 12 గంటల పాటు క్లిష్టమైన, ఆరుదైన ఆపరేషన్‌ను పూర్తి చేసి చేతిని అతికించారు. ఈ ఆపరేషన్‌లో ఎముకలకు ప్లేటింగ్, రెండు ధమనులు, రెండు ఉపరితల శిరాలు, రెండు లోతైన శిరాలు, రెండు నరాలు, 24 వరకు కండరాల వెండిని పునర్నిర్మించారు. కోలుకున్న రోగి ప్రస్తుతం కొద్ది కొద్దిగా వేలు కదిలిస్తున్నాడని, ఇంకా అతనికి ఫిజియో థెరఫీ అవసరముందని వైద్యులు వెల్లడించారు. రోగిని సమయానుకూలంగా ఆస్పత్రికి తీసుకురావడంతో అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించి ప్రమాదం జరిగిన మూడు గంటలకు ఆపరేషన్ ప్రారంభించి ఎనిమిది గంటలలోపు రక్త ప్రసరణ ప్రారంభించే విదంగా చేసి విజయవంతంగా ఆపరేషన్‌ను చేశామని ప్లాస్టిక్ సర్జన్ శ్రీనివాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్, ఆస్పత్రి కార్పోరేట్ రిలేషన్స్ ఏజీఎం నరేందర్, అసిస్టెంట్ మేనేజర్ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## కొర్రెముల్ నివాసికి సీఎం రిలీఫ ఫండ్ చెక్కుల పంపిణీ



సీఎం రిలీఫ్‌ఫండ్ కింద మంజూరైన 60వేల రూపాయలచెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

**ఘట్‌కేసర్ రూరల్, అక్టోబరు 24,ప్రభాత వార్త:** పోచారం మున్సిపల్ కొర్రెముల గ్రామానికి చెందిన సాయి కిరణ్ గౌడ్‌కు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన 60 వేల రూపాయల చెక్కును గురువారం ఎమ్మెల్యే సిహెచ్. మల్లారెడ్డి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ బైనగారి నాగరాజు, కీసర గుట్ట మాజీ డైరక్టర్ టీ. మహేంద్రచారీ, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలి
### సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల సంక్షేమ సంఘం నాయకులు

**షాబాద్,అక్టోబర్ 24, ప్రభాతవార్త :** మాలల ఆత్మగౌరవ సభను విజయవంతం చేయాలని మాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు చొక్కంపేట ఆంజనేయులు అన్నారు. గురువారం మండలంలోని చర్లగూడ, కేసారం తదితర గ్రామాల్లో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... భారత రాజ్యాంగం ద్వారా అంబేద్కర్ హక్కులు కల్పిస్తే, కల్పించిన హక్కులను కాలరాయాలని మనువాదుల చెంత చేరిన మందకృష్ణ మాదిగ తన సొంత స్వలాభం కోసం ఒక కుట్రపూరిత విధానంతో బీజేపీతో చేతులు కలిపి రిజర్వేషన్లను తూట్లు పొడచాలని కుట్ర చేస్తున్న మందకృష్ణమాదిగకు కేంద్ర ప్రభుత్వమైన బీజేపీ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే వరకు మాలలు సంఘటితమై ఈనెల 27న జరిగేహాలో మాల ఛలో నాగర్‌కర్నూల్ సభను వి జయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సంఘం నాయకులు చంద్రశేఖర్, ఎల్లయ్య, శ్రీనివాస్, నర్సింలు, రాజు, సమతా సైనిక్‌దళ్ జిల్లా నాయకులు వెంకటేశ్, కృష్ణ, ప్రవీణ్ .

## అసైన్మెంట్ ,పోడు భూముల సమస్యలకు పరిష్కారం
### -పోడు భూములకు లబ్ధి చేకూరేలా చర్యలు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి

**చౌడపూర్ అక్టోబరు24,ప్రభాతవార్త :** చౌడపూర్ మండల పరిధిలోని మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలలో అసైన్మెంట్,పోడు భూముల సమస్యల పరిష్కారానికి రైతులతో ఏర్పాటు చేసిన సభలో డిసిసి అధ్యక్షుడు,పరిగి ఎమ్మెల్యే డాక్టర్ .టి.రామ్మోహన్ రెడ్డి,వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌లు పాల్గొని రైతుల ద్వారా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరంఎమ్మెల్యే మాట్లాడుతూ....రైతులంతా ఏకాభిప్రాయంతో ముందుకు వస్తే, పోడు భూముల సమస్యలకు శాశ్వత పరిష్కారం అవుతుందని అలాగే అధికారులకు సహకరించాలన్నారు. రైతులు నష్ట పోకుండా పథకాలు చేకూరేలా చూస్తామన్నారు. కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ....మక్త వెంకటాపూర్,మందిపాల్ గ్రామాలలో గల సర్వేనెంబరు 49,208లలో ప్రభుత్వ రికార్డుల పరంగా విచారణ జరిపించి పట్టాలను అందేలా చూస్తామని,ప్రభుత్వ గైరాన్‌లో భూమి ఉంటే అసైన్మెంట్ ద్వారా అవకాశం ఉంటే పట్టా ఇస్తామని,ఫారెస్ట్ రేంజ్‌లో ఉంటే ఆరెఫ్ఓఆర్ ద్వారా పరిశీలించి పత్రాలు అందిస్తామన్నారు అడిషనల్ కలెక్టర్‌లింగ్యనాయక్,డిఎఫ్ఓ ప్రతీమ,ఎ.డి సర్వే రామ్ రెడ్డి,ఆర్డీఓ వాసుచంద్ర,సెక్షన్ ఆఫీసర్ శ్రీధర్,సాయి కుమార్,కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అశోక్,మాజీ జడ్పిటిసి రాందాస్, నాయకులు నాగరాజు,శివశంకర్, సలీం, వెంకట్, శేఖర్,రైతులు, పాల్గొన్నారు.

## హైదర్ ఫాంహౌస్‌లో చోరి

**పెద్దేముల్, అక్టోబరు 24, ప్రభాతవార్త:** పెద్దేముల్ మండలం రెగొండి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ హైదర్ ఫాంహౌస్‌లో చోరి జరిగిందని పిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేశారు. ఎస్ఐ గిరి తెలిపిన వివరాల ప్రకారం...హైదర్ తనఫాంహౌస్‌లో గత నెల క్రితం గుర్రాలనుచూసుకునేందుకు గణేష్, చిన్నాలను పనికి పెట్టుకున్నాడు. అప్పటి నుంచి పనిచేసుకుంటు వచ్చిన గణేష్, చిన్నాలు ఈ నెల 23 నుంచి కనబడటంలేదని తోటి కూలిగా పనిచేస్తున్న సురేష్ హైదర్‌కు పోన్ చేసి చెప్పాడు. హైదర్ పాంహౌస్‌కు వెళ్ళి చూడగా అక్కడ ఉన్న హోం థియేటర్ స్పీకర్,2 సీసీ కేమేరాలు, బల్బులు, బ్యాటరి సర్చ్ లైట్, 4 సిల్వర్ కాయిన్‌లు కనిపించడంలేదని, వాటి విలువ సుమారు రూ.78 వేలు ఉంటుందనిపిర్యాదులో పేర్కొన్నాడు, హైదర్ పిర్యాదు మేరకు కేసునమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

## ఏయిడ్స్ పై అవగాహన సదస్సు

**మేడ్చల్, అక్టోబర్ 24. ప్రభాతవార్త :** మేడ్చల్ పట్టణంలోని జిల్లా గ్రంథాలయంలో గురువారం వైఆర్‌జి సంస్థ ఆధ్వర్యంలో ఏయిడ్స్ పై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏయిడ్స్ నియంత్రణకు నివారణ చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జోనల్ సూపర్‌వైజర్ యశోద, ఇంచార్జ్ నాగవేణి, ప్రవళిక తదితరులు పాల్గొన్నారు.

## బివిఆర్ఐటి కళాశాలలో రక్తదాన శిబిరం

**నర్సాపూర్ అక్టోబర్ 24. ప్రభాతవార్త:** నర్సాపూర్ సమీపంలోని బివిఆర్ఐటి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యం లో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్‌దూబే, కళాశాల డైరక్టర్ లక్ష్మీప్రసాద్, ఎస్‌విఇఎస్ డైరక్టర్ రవీంద్రబాబు, హెచ్ఓడి డాక్టర్ దశరథరామయ్య, సందీప్‌లు ఈ రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ రక్తదాన శిబిరంలో విద్యార్థులు, కళాశాల సిబ్బంది, స్థానికులు అందరు కలిసి సుమారు 250మందికి పైగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న వారికి సకాలంలో రక్తం అందజేయడమే ఈ కార్యక్రమం ముఖ్యోద్దేశ్యమన్నారు. రక్తదానం వల్ల రక్తం అత్యవసరమైన వారికి, సకా లంలో ప్రాణాలు కాపాడడానికి ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సమాజానికి ఉప యోగపడే కార్యక్రమాలు చేయడం అభినందనీయమని అన్నారు. ఈ రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.